సాక్షి
తిరుపతి
బుధవారం । 1 । నవంబర్ । 2023



భూ పరిశీలన
మంగళంలో త్వరలో ఏర్పాటు చేయనున్న జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఆర్డీఓ భూపరిశీలన చేశారు. - 8లో



2,350 మందికి కంటి ఆపరేషన్లు
జగనన్న ఆరోగ్యసురక్షలో భాగంగా జిల్లాలో 2,350 మందికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు. - 8లో



ఘనంగా హోమ పూజలు
పాకాల కొండపై వెలసిన శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం హోమ పూజలు ఘనంగా నిర్వహించారు. - 8లో

గ్రామీనరాయితీ!





ఇటీవల చిల్లకూరు చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, మత్స్యశాఖాధికారులు

చెరువుల్లో చేపలు పట్టుకుని కుటుంబాలను పోషించుకునే ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలిచాయి. పూర్తి ఉచితంగా చేప పిల్లలను రాయితీపై పంపిణీ చేస్తున్నాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయంతో ఆయా కుటుంబాలు సాఫీగా జీవితాలను నెట్టుకు రావచ్చని భావిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటికే 23 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడంపై మత్స్యకార కుటుంబాలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

- మత్స్యకార సొసైటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండ
- ఎస్సీ, ఎస్టీ సొసైటీలకు చేప పిల్లలు ఉచితం
- ఇప్పటికే 23 లక్షల చేప పిల్లలు పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు

చిల్లకూరు: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ మత్స్యకార సొసైటీ సభ్యులు ఆర్థికంగా స్థిరపడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తున్నాయి. చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండి ఆ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ మత్స్యకార సొసైటీలు ఉంటే వారికి ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన(పీఎంఎంఎస్‌వై) పథకం కింద చేప పిల్లలను పంపిణీ చేస్తున్నాయి. దీనికి కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 శాతం వాటా అందజేస్తున్నాయి. తొలి విడతలో గూడూరు డివిజన్‌లో ఇప్పటికే ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో వదిలారు. దీంతో ఆయా సొసైటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



వలతో చేప పిల్లలు వదులుతున్న మత్స్యకారులు

పర్యావరణం..ఆదాయ మార్గం!
ఆదాయం ఉండే వివిధ రకాల చేపలకే మత్స్యశాఖ అధికారులు ప్రాధాన్యమిస్తున్నారు. దీంతోపాటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదు రకాల చేపలను ఎంపిక చేశారు. ఇందులో ప్రధానంగా మూడు రకాలను ఎంపిక చేశారు. నీటిపై ఉన్న చెత్తను ఆహారంగా తీసుకునే బొచ్చె(కట్ల), మధ్యలో ఉన్న అపరిశుభ్రతను ఆహారంగా తీసుకునే గండి (రోహాల), దిగువన మట్టికి ఆనుకుని ఉండి అక్కడ నాచును ఆహారంగా తీసుకునే గడ్డి చేప(మగాల)లకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అలాగే ఇవి నీటి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, చెరువులు శుభ్రమవుతాయని భావిస్తున్నాయి. ఈ చేపలకు మార్కెట్లో మంచి ధరలు కూడా పలుకుతున్నాయని అంటున్నారు. అందుకే వీటిని ఇండియన్ మేజర్ క్రాఫ్(ఐఎంసీ) అని అంటారు.

జిల్లా సమాచారం	
మండలాలు	32
చెరువులు	568
సొసైటీలు	62
తొలి విడతలో వదిలిన చేప పిల్లలు	23 లక్షలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం
ఎస్సీ,ఎస్టీ మత్స్యకార సొసైటీలకు కేంద్ర ప్రభుత్వం రూ.60 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.40 లక్షల నిధులు మంజూరు చేస్తున్నాయి. ఈ నిధులతో మత్స్యశాఖ అధికారులు సొసైటీలకు ఉచితంగా చేప పిల్లలను అందజేస్తున్నారు. ఇప్పటికే కైకలూరు, ఆకివీడు ప్రాంతాల్లోని చేప పిల్లల విక్రయ కేంద్రాల ద్వారా 23 లక్షల పిల్లలను తీసుకుని వచ్చి తొలి విడతగా చెరువుల్లో వదిలారు.



ఆర్థిక భరోసా
50 ఏళ్ల క్రితం కడివేడు చెరువును ఆధారంగా చేసుకుని తిమ్మనగారిపాళెం ఎస్సీ మత్స్యకార సొసైటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి చేప పిల్లలను సభ్యులే తీసుకుని వచ్చి ఆదాయం పంచుకునేవాళ్లం. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ఉచితంగా చేప పిల్లలను అందించి ఆర్థిక భరోసా కల్పిస్తోంది. చాలా సంతోషంగా ఉంది.
– మోసా పొందయ్య (కడివేడు చెరువు సొసైటీ ప్రెసిడెంట్, చిల్లకూరు మండలం)



గిరిజనులకు తోడ్పాటు
40 ఏళ్ల క్రితం చిల్లకూరు చెరువు ఆధారంగా ఎస్టీ సొసైటీ ఏర్పాటైంది. గతంలో మేమే సొంతగా నగదు చెల్లించి చేప పిల్లలను తీసుకుని వచ్చి పెంచుకునే వాళ్లం. ఇప్పుడు జగనన్న ప్రభుత్వం తోడ్పాటు ఇస్తూ పూర్తి రాయితీతో చేప పిల్లలను అందిస్తోంది. ఈ మేలు ఎన్నటికీ మరువలేము. సొసైటీ సభ్యులు మరింత బలపడేందుకు ఆస్కారం ఉంది. – తిరుమలశెట్టి వెంకటరమణ, (ఎస్టీ సొసైటీ అధ్యక్షుడు, చిల్లకూరు)



సొసైటీల బలోపేతం కోసమే
చెరువులు, కాలువల్లో చేపల పట్టుకుని జీవనం చేసే ఎస్సీ, ఎస్టీలను సభ్యులుగా చేసుకుని ఏర్పాటు చేసి సొసైటీలను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే వారి జీవన ప్రమాణాలను పెంచే నిమిత్తం పూర్తి రాయితీలో చేప పిల్లలను అందించేలా చర్యలు చేపట్టాం. ఇప్పటికే తొలి విడతలో 23 లక్షల చేప పిల్లలను వదిలాం. – శ్రీనివాసులనాయక్ (జిల్లా మత్స్యశాఖాధికారి, తిరుపతి)

పరిశ్రమల్లో పటిష్ట భద్రత



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 లక్ష్యాల మేరకు పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమంపై సమీక్షిస్తూ 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్ధిదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 408 యూనిట్లు మంజూరు చేయగా 221 గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుంచి ఈనెల 29 నాటికి 457 పరిశ్రమలకు గాను 409కి అనుమతులు ఇచ్చామన్నారు. జిల్లా పరిశ్రమలశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ తిరుపతి చంద్రశేఖర్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, ఎల్డీఎం సుభాష్, డీఐసీసీఐ పుణ్యమూర్తి పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. క్యూకాంప్లెక్స్‌లో 4 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 69,654 మంది స్వామివారిని దర్శించుకోగా 23,978 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.34 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

న్యూస్‌రీల్

కల్యాణం..వైభోగం



స్వామి,అమ్మవార్ల కల్యాణం

రాపూరు: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా పెంచలకోన క్షేత్రంలో మంగళవారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండలపంలో కొలువుదీర్చి వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో కల్యాణం నిర్వహించారు.

సీహెచ్‌సీల్లో అత్యాధునిక వైద్యం



డాక్టర్ ఆనంద్, జిల్లా అధికారి

తిరుపతి అర్బన్: వైద్యవిధాన పరిషత్ పరిధిలోని సీహెచ్‌సీ(కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు)ల్లో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి, సత్యవేడు, నారావారిపల్లి, చంద్రగిరి, పుత్తూరు, చిన్నగొట్టిగల్లు, కోట, వాకాడు, నాయుడుపేట ప్రాంతాల్లో సీహెచ్‌సీలు ఉన్నాయన్నారు. ప్రతి నెలా ఆయా సీహెచ్‌సీల్లో 250 వరకు వివిధ ఆపరేషన్లు, 22 వైద్య పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు. మందులు సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు.

4న ఆకాష్ సెమినార్ సిరీస్

ఏర్పేడు: మండలంలోని మేర్లపాక రెవెన్యూలో ఉన్న ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో నవంబర్ 4న ఆకాష్ అనంతమైన అవకాశాలు, ఇటీవలి పురోగతిపై ఒక రోజు సెమినార్ సిరీస్ జరుగుతుందని డైరెక్టర్ కేఎన్.సత్యనారాయణ తెలిపారు. ఈ సెమినార్‌లో భారతదేశ అంతరిక్ష శాస్త్రం, అన్వేషణ, ఐఐటీ తిరుపతి ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా నిర్వహించనున్నట్లు వివరించారు.

3న జాబ్‌మేళా

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో నవంబర్ 3న జాబ్ మేళా ఉంటుందని అధికారి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 3 ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. సుమారు 400కు పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పది, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సర్వం సిద్ధం

– నేడు కలెక్టరేట్‌లో కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో పెంచలకిషోర్

తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని బుధవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించే కార్యక్రమాలు ఉంటాయన్నారు. పోలీస్‌శాఖ వారు పోలీస్ గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ప్రోటోకాల్ ఎస్‌డీసీ భాస్కర్ నాయుడు, డిప్యూటీ సీఈఓ ఆదిశేషారెడ్డి, జిల్లా సాంఘిక, సంక్షేమ సాధికారి అధికారి చెన్నయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, ప్రోటోకాల్ తహసీల్దార్ కుప్పయ్య పాల్గొన్నారు.

ఆర్‌బీకే వ్యవస్థ మరింత బలోపేతం



చెక్కులను అందజేస్తున్న వీసీ శారదజయలక్ష్మీదేవి

తిరుపతిసిటీ: ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన ఆర్‌బీకే వ్యవస్థను వర్సిటీ శాస్త్రవేత్తలు బలోపేతం చేయాలని వీసీ శారదజయలక్ష్మీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రాంతీయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతుల ఆదాయం పెంపుపై మేధోమదన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వర్సిటీ శాస్త్రవేత్తలు రైతుల ఆదాయ అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. నూతన వంగడాలను తయార రైతులకు చేరవేయాలని సూచించారు.

అంఖురా సంస్థలకు గ్రాంటు
స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అందిస్తున్న మొదటి, రెండో విడత గ్రాంటును వీసీ చేతుల మీదుగా అందించారు. సుమారు రూ.63.8 లక్షల గ్రాంటు చెక్కును లబ్ధిదారులకు అందించారు. వీసీ మాట్లాడుతూ అంఖుర సంస్థలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ రమణ, సమన్వయకర్త డాక్టర్ బాలహుసేన్ రెడ్డి, పీవీ సత్యగోపాల్, లక్ష్మీతులసి, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 25 మంది అంఖుర సంస్థల వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారంపై హర్షం



మీడియాతో మాట్లాడుతున్న స్థానిక రైతులు

తిరుపతి మంగళం: ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైందని శెట్టిపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మంగళవారం మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా అనుభవంలో ఉన్న భూమికి హక్కు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో సమస్య పరిష్కరిస్తామని చెప్పి మిన్నకుండిపోయారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతో రైతులకు న్యాయం చేసేవిధంగా కృషి చేశారని కొనియాడారు. సమస్య పరిష్కరించిన తర్వాతే ఓట్ల కోసం గ్రామానికి వస్తానని భూమన అభినయ్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం భూసమస్య పరిష్కరించారని తెలిపారు. ఈమేరకు నవంబర్ 2వ తేదీన రైతులకు, కొనుగోలుదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్ పత్రాలను అందజేయడానికి చర్యలు తీసుకున్నారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షుడు బతినబాబు, గౌరవ అధ్యక్షుడు బాలమురళీకృష్ణ, ఉపసర్పంచ్ రామకృష్ణ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

- అర్హత ఉన్న ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో లబ్ధి
- గడప గడప కార్యక్రమంలో మంత్రి రోజా



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి రోజా



మంత్రి రోజాను సత్కరించి ఆహ్వానిస్తున్న మహిళలు

పుత్తూరు రూరల్: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు పల్లూరు సచివాలయ పరిధిలోని పాతపల్లూరు, కొత్తతిమ్మాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి ఇంటింటా మహిళలు కర్పూర హారతులిచ్చి, శాలువలు కప్పి సన్మానించి, స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అవ్వా పింఛన్ అందిందా? అక్కా చేయూత అందిందా? ఆరోగ్యశ్రీ పథకం ఆదుకునిందా? అమ్మఒడి చదువు చెబుతోందా? అంటూ ఆరా తీశారు. అందరూ అన్నీ అందుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ప్రజలకు వంద శాతం సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబు, తర్వాత ప్రజలను మోసం చేస్తారని, అదే ఆయన నైజమన్నారు. జగనన్న ఇచ్చిన హామీలనే కాకుండా, చెప్పని పలు కార్యక్రమాలను సైతం చేశారని, ఇదీ వైఎస్సార్ కుటుంబం నైజమన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇలా పలు విధాలుగా ప్రజలకు చేయూతనిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించాలని కోరారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. జగనన్న కోసం జనసైనికురాలిగా పనిచేయడానికి తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని ప్రశ్నించారు. అందరూ ముక్తకంఠంతో తామూ సిద్ధమేనంటూ సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, వైస్ ఎంపీపీ మునస్వామి రెడ్డి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలియార్, కౌన్సిలర్లు గుణ, ఏకాంబరం, బాలసుబ్రమణ్యం, జాన్‌కెనడీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, లారీ మోహన్, మనోహర్‌రెడ్డి, జయచంద్ర, ఈశ్వరయ్యయాదవ్, తిరునావక్కరసు, గోపీ, చక్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ యూనిట్ ర్యాలీ



జాతీయ ఏక్తా దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎంఆర్ పల్లి సమీపంలో నుంచి కృష్ణాపురం ఠాణా వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీని నిర్వహించారు. మంగళవారం ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ వెంగమాంబ సర్కిల్, బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్ మీదుగా కృష్ణాపురం టాణా వరకు కొనసాగింది. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వెల్లడించారు. రాత్రి బాలాజీ కాలనీలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఏఎస్పీలు వెంకటరావు, విమలకుమారి, లక్ష్మీనారాయణరెడ్డి, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు. – తిరుపతి క్రైం



నివాళి అర్పిస్తున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి



క్యాండిల్స్ వెలిగిస్తున్న మేయర్ శిరీష, కలెక్టర్, ఎస్పీ

ఆ దరఖాస్తులు అప్‌లోడ్ చేయండి

తిరుపతి అర్బన్: ఓటర్ పెండింగ్ దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఈఆర్‌ఓ నెట్ అందుబాటులోకి వచ్చిందని, పరిశీలన పూర్తయిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మంగళవారం అమరావతి నుంచి ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ –2024 పై ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్ అనంతరం జేసీ ఈఆర్‌ఓలకు పలు సూచనలిచ్చారు. డీఆర్వో పెంచలకిషోర్, ఆర్డీఓలు నిశాంత్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.









ముక్కంటి ఆలయానికి బీరువాల వితరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాయుడుపేటకు చెందిన రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత, మిత్రబృందం ఐదు బీరువాలను వితరణగా ఇచ్చారు. వాటిని పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు స్వీకరించారు. అనంతరం దాతలకు స్వామి, అమ్మ వార్ల దర్శన ఏర్పాట్లు చేపట్టారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇవ్వగా.. అధికారులు జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు. దాతలు సురేష్ బాబు, మదన్‌మోహన్‌రాజు, వెంకటేశ్వరరెడ్డి, పాలకమండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యామ్ పాల్గొన్నారు.


దాతలు ఇచ్చిన బీరువాల వద్ద చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



13 నుంచి సైన్స్ సెంటర్‌లో బాలల విజ్ఞాన ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: ఈ నెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13, 14వ తేదీల్లో రెండు రోజుల పాటు బాలల విజ్ఞాన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులపాటు సైన్స్ సెంటర్‌లో సైన్స్ టెక్నాలజీ ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, వర్కింగ్ మోడల్స్‌పై ఎగ్జిబిషన్ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. 5 నుంచి 7వ తరగతి వరకు జూనియర్స్, 8 నుంచి 10వ తరగతి వరకు సీనియర్స్ విభాగంగా విద్యార్థులకు ఎగ్జిబిషన్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. పాల్గొన దలచిన వారు ఈ నెల 9వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 0877–2286202, 798969468 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

కనెక్టివిటీ రోడ్లతో ట్రాఫిక్ కష్టాలకు చెక్


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. భవానీనగర్ (టీటీడీ పరిపాలనా భవనం దక్షిణం వైపు) నిర్మిస్తున్న కనెక్టివిటీ రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ఇంజినీర్లు, స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కాలువపై నిర్మించే ఫ్లోరింగ్ పటిష్టంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కనెక్టివిటీ రోడ్లు అభివృద్ధి చేయడం వల్ల ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ తగ్గుముఖం పడుతుందన్నారు. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తున్నామని చెప్పారు. నగరంలో విశాలమంతమైన, ఆధునిక రోడ్లు అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. రాబోవు రోజుల్లో మరిన్ని కనెక్టివిటీ లింక్ రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచించినట్టు తెలిపారు. నగరంలోని కూడళ్ల విస్తరణతో మరింత ఉపశమనం పొందవచ్చన్నారు. టీటీడీ పరిపాలనా భవనం దక్షిణం వైపు విస్తరిస్తున్న రోడ్డు వీవీ మహల్ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మారనుందని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ డిసెంబర్ కల్లా పూర్తిచేస్తామన్నారు. కొత్తగా ప్రారంభించిన పనులన్నీ మార్చికల్లా పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఆయన వెంట డీఈ విజయ్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మునిరామిరెడ్డి, దినేష్ రాయల్, చందు, అశోక్‌రెడ్డి, తలారి రాజేంద్ర, తాళ్లూరి ప్రసాద్, సోమశేఖరరెడ్డి, ప్రసాద్, బెనర్జీ, సాయి పాల్గొన్నారు.

2,350 మందికి కంటి ఆపరేషన్లు

తిరుపతి అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో జిల్లాలో 2,350 మందికి కేటరాక్ట్ కంటి సమస్యలు గుర్తించిన నేపథ్యంలో వారికి ఉచితంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో ఆపరేషన్లు చేయించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో వైద్యులతో సమీక్షించారు. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపుల్లో వ్యాధులు ఉన్నవారిని గుర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారికి ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యంతోపాటు ఆపరేషన్లు, మందులు అందించాలని ఆయన సూచించారు. ఎవరికి ఎప్పుడు చికిత్స అందిస్తున్న సమాచారాన్ని వలంటీర్ల ద్వారా రోగులకు తెలియజేయాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, డీపీఎంవో శ్రీనివాసరావు, జిల్లా అంధత్వ నివారణ అధికారి మధుబాబు, ప్రోగ్రామ్ అధికారి తేజస్విని తదితర అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ స్థానిక ఆలయాల్లో విశేష ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: టీటీడీ స్థానిక ఆలయాల్లో ఈ నెలలో విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శ్రీతిరుమలనంబి ఉత్సవాలు నిర్వహిస్తారు. అలాగే ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో శ్రీమనవాళ మహాముని సాలకట్ల ఉత్సవం వేడుకగా చేపట్టనున్నారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు కార్తీక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నెల 19న శ్రీపద్మావతి అమ్మవారి పుష్పయాగం నిర్వహిస్తారు. శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయంలో 19న స్కంద షష్ఠి ఉత్సవం వేడుకగా నిర్వహిస్తారు. ఈ నెల 26 న శ్రీకపిలేశ్వరాలయంలో కృత్తికా దీపోత్సవం, 30న లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఘనంగా హోమపూజలు

పాకాల: పాళ్యం కొండపై వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి చేతుల మీదుగా ఉదయం 8.30 గంటలకు వేదపారాయణం నిర్వహించారు. బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోనే రెండో భారీ సుబ్రమణ్యస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవి రెడ్డి మోహిత్‌రెడ్డి పత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన చేయనున్నారు.

భూ పరిశీలన

తిరుపతి మంగళం: తిరుపతి అర్బన్ మండలం, మంగళం పరిధిలో త్వరలో ఏర్పాటు చేయనున్న జ్యూడీషియల్ అకాడమీకి మంగళవారం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ భూమిని పరిశీలించారు. మంగళం సర్వే నం–1 పరిధిలో తిరుమలనగర్ సమీపంలో గతంలో కేటాయించిన భూమిలో తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి ట్యాంకులు నిర్మించారని, ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ట్రిండ్స్‌కు సంబంధించిన 4.5 ఎకరాల భూమిని కేటాయించినట్లు అర్బన్ తహసీల్దార్ తెలిపారు. ఇందులో భాగంగానే రికార్డుల పరిశీలన జరిగినట్లు వివరించారు. ఆర్ఐ జానీబాషా, వీఆర్ఓ భూపతి తదితరులు పాల్గొన్నారు.





తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

ప్లాట్లు అమ్మకము (PLOTS)

సర్వేనెం.202/3ఎ, వేదాంతపురం గ్రామం నందు తుడ వారిచే అభివృద్ధి చేయబడిన రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ లేఔట్ నందు ప్లాట్లు అమ్మబడును. ఈ సంస్థ నియమనిబంధనల మేరకు తేది:18.11.2023 నుండి "ఈ" వేలం ద్వారా విక్రయము జరుగును. వివరములకు **Website ID: www.tudaap.in** ఫోన్‌నెంబరు 0877–2225730

సం/- యస్.హరికృష్ణ, యం.ఏ, యం.ఫిల్, ఉపాధ్యక్షులు, తుడా, తిరుపతి

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శ్రీకాళహస్తి శాఖ

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత : 1. శ్రీమతి కె పద్మ, భర్త : కె ఈశ్వరయ్య, 24, శివప్రియ నగర్, వి.ఎమ్.పల్లి ఎక్స్‌టెన్షన్, బైపాస్ రోడ్, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా–517644.
హామీదారు : 2. శ్రీ కె ఈశ్వరయ్య, 24, శివప్రియ నగర్, వి.ఎమ్.పల్లి ఎక్స్‌టెన్షన్, బైపాస్ రోడ్, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా–517644

[illegible]

తేది : 18-10-2023
ప్రదేశం : తిరుపతి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate
■ శ్రీకాళహస్తి సమీపంలో 30 ఎకరాల మామిడి తోట పొలం కలదు. ఇందులో 11 సెంట్లు రూ.7 లక్షలు మాత్రమే. హామీ ఇవ్వబడిన ప్రకారం నెలవారీ రూ.5000/– (3 సం॥) రాబడిని పొందండి. సెల్: 80192 77811.

PLOT FOR SALE
■ రేణిగుంట టౌన్‌లో రెసిడెన్షియల్ ప్లాట్ 25 అడుగుల రోడ్‌కు 35x50 అడుగుల ప్లాట్ అమ్మకంనకు కలదు. త్రాగు నీటి వసతి కలదు. సంప్ర: 7097670933.
■ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ల నందు ప్లాట్లు (30X50 41 అం.) అం. రూ. 9,000మొ. SQFT రూ.250 ప్రతి కస్టమర్‌కి బంగారం 1 గ్రా. నుంచి 20 గ్రా. ల ఉచిత బహుమతి కలదు. కె.వెంకటాద్రి,M.D, 9908537563.
■ రంగంపేట, మోహన్‌బాబు యూనివర్సిటీకి ఎదురుగా తక్షణమే గృహ నిర్మాణానికి/కమర్షియల్ పరంగా అనుకూలమైన తుడా అప్రూవల్ ప్లాట్లు అమ్మబడును. 98661 66111.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact: for more info: 7989655248

TOURS & TRAVELS
■ రామమూర్తి యాత్ర స్పెషల్, తిరుపతి. అయ్యప్పస్వామి యాత్రలు 2+2, 4 రోజులు రూ.4100, తేదీలు: 16/11, 21/11, 2/12, 7/12, 12/12, 17/12, భవాని, గురువాయురు, శబరిమల, కన్యాకుమారి, మధరై, వగైరా 11 ప్రదేశాలు తిలకించు యాత్ర. సంప్ర: 9441891921, 9396243700.

Wanted
■ Wanted Lady Receptionists 10/Inter/Degree, Contact: Dr.Prasad, Suhas Dental Care, Opp. Chillies Restaurant, Air Bypass Road, Tirupati, 9703511444.
■ తిరుపతిలో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు 6 సం.లు అనుభవం కల్గిన డ్రైవర్లు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 8019450540, 6300677131.
■ తిరుపతిలో పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు M/F మరియు సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్, స్వీపర్ కావలెను. సంప్ర: 9704433832, 8317559971
■ మ్యారేజ్ ఆఫీస్‌కు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్ Customer Relationship Manager కావలెను. Q:Inter, డిగ్రీ, జీ:12,000–15,000+Incentives, only Females (Work Officeలో మాత్రమే). V.V.మహల్‌రోడ్, తిరుపతి. ✆ 99594 45978.
■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన స్టోర్ సూపర్‌వైజర్స్-12K, డ్రైవర్-17K కిచెన్ సూపర్‌వైజర్స్-14K, ప్లంబర్ &ఎలక్ట్రీషియన్-15K, క్యాషియర్స్-12Kకావలెను. వసతి కలదు. 7794955995, 9949284246.
■ Wanted Drivers, Electricians, Plumbers, Office Attenders. Contact : Sri Mathrudevi Viswashanthi Ashram, Penchalakona, Rapur Mandal, SPSR Nellore(Dt.), Cell: 94943 00666.
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573833520, 9059833520.
■ విశ్వశాంతి కాకు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ.15000-40000/-ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 8919613984
■ తిరుపతి నందు పనిచేయుటకు టెలికాలర్స్ (F), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9100671117, 9533724777.
■ V Software HR Solutions and Software నందు పని చేయుటకు గ్రాడ్యుయేట్ గల అభ్యర్థులు కావలెను. వివరములకు సంప్రదించండి: 85025 77460, 86405 88809.
■ Wanted Male Receptionists, Supervisors, Accountants & Clerks. Contact: Sri Mathrudevi Viswshanthi Ashram, Penchala kona, Rapur Mandal, SPSR Nellore(Dt.), Email : resumetosmvatrust12@gmail.com, Cell: 97051 86006.
■ నాయుడుపేట దగ్గర ప్రముఖ పరిశ్రమలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, సివిల్ వర్క్ హెల్పర్స్ మరియు ప్యాకింగ్ లో పనిచేయుటకు ఆడవారు కావలెను. సంప్ర॥ 8978259071, 8096262777, 98489 77496, 81427 61777
■ ప్రముఖ Online Shopping APPకి మండలాల వారిగా Distributors మరియు Delivery Boy'sకావలెను. వివరములకు సంప్రదించండి: 75699 91714, 99890 39051.
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం. 18K. Ph: 9848571888/9640400073
■ రామకృష్ణ గ్రూప్స్, (AP No.1) VJA, HYD శ్రీమంతులఇళ్ళలో వృద్ధుల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను / 24x7 పంపగలము. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 91608 91122, 92814 52838
■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736826
■ ప్రముఖ విద్యా సంస్థ నందు Admissions చేయుటకు Marketing Executives కావలెను. Salary & Incentives. ✆ 88855 47887

గమనిక

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ. : 90/-
CONTACT : 9440166091, 9951602970